# Adigadigo Viswaniki AaasaJyoti

Singer: Vijaya Vipanchi

## TELUGU

అదిగదిగో విశ్వానికి ఆశాజ్యోతి
అదేకదా నరేంద్రుని భారతజాతి

1. కల్లోలపు జగత్తునకు శాంతినొసగు సందేశం
కూలుతున్న లోకానికి విలువలొసగు వివేకం
దరినెరుగని భువిజనులకు దారిచూపు దర్శనం
లోకహితం కర్తవ్యం అనితలచిన భారతం

2. యుగయుగాల అనుభవమే పునాదిగా కదలుదాం
సత్యం శివ సుందరములు జీవితమున చూపిద్దాం
చైతన్యపు అడుగులతో అవనిని సేవించుదాం
వసుధైవ కుటుంబకమును ఈ కన్నుల కాంచుదాం

3. అందరిలో మార్పుతెచ్చి నవోదయం సృష్టిద్దాం
ధర్మాంకుశ బలముతోడ అధర్మాన్ని నిర్జిద్దాం
అనంతమౌ శక్తితోడ విశ్వానికి వెలుగిద్దాం
జగద్గురువుగా జననిని జగతిలోన నిలుపుదాం

Generated by Vijayavipanchi